ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.09.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'స్వస్థ్ నారి , సశక్త్ పరివార్ ' అభియాన్ మహిళల ఆరోగ్య పరీక్షలకు ముఖ్యమైన కార్యక్రమం అని, దీని కింద ఇప్పటి వరకు 3 కోట్ల మందికి పైగా మహిళలు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. మాజీ సైనికులు పదవీ విరమణ తర్వాత కూడా దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

3. గంగా నది పరిరక్షణ అనేది కేవలం పర్యావరణ కోసం చేస్తున్న కృషి మాత్రమే కాదని, ఇది మన దేశ సాంస్కృతిక వారసత్వం , విశ్వాసంతో ముడిపడి ఉందని కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అన్నారు.

4. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న భారీ బతుకమ్మ వేడుక నిర్వహించి రెండు కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది.

**REV PM-DELHI BJP OFFICE**

ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ BJP కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... NDA ప్రభుత్వాలు దేశంలో కొత్త సుపరిపాలన నమూనాను అందించాయని , అభివృద్ధి, వారసత్వ మంత్రంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. NDA ప్రభుత్వం దేశం, దాని పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. 2014 కి ముందు, రెండు లక్షల రూపాయలకు మించిన ఆదాయ పు పన్ను ఉండేదని, ఈనాడు,

ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించకుండా 12 లక్షల రూపాయల వరకు ప్రజలు సంపాదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

**( బైట్- నరేంద్ర మోడీ)**

తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి మాట్లాడుతూ , సంస్కరణలు సాధారణ పౌరులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా చూసుకోవాలని , దీని కోసం వినియోగదారులు , దుకాణదారులలో అవగాహన పెంచడం చాలా అవసరమని నొక్కి చెప్పారు.

**( బైట్- నరేంద్ర మోడీ)**

'స్వస్త్ నారి, సశక్త్ పరివార్' అభియాన్ గురించి నరేంద్రమోదీ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరీక్షలకు ఇదొక ముఖ్యమైన కార్యక్రమం అని అన్నారు. ఇప్పటివరకు, ఈ ఆరోగ్య శిబిరాల్లో మూడు కోట్లకు పైగా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అందాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడుతూ , ప్రధానమంత్రి మోడీ తన జీవితంలోని ప్రతి క్షణాన్ని జాతికి , పార్టీకి అంకితం చేశారని అన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల సంక్షేమం గురించి నరేంద్రమోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని ఆయన అన్నారు.

NSD

**PREZ-DURGA PUJA**

దుర్గా పూజ సందర్భంగా దేశ , విదేశాలలో నివసిస్తున్న భారత ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. దుర్గా పూజ పవిత్ర పండుగ సంస్కృతి, విశ్వాసం, ఆధ్యాత్మిక వారసత్వాన్ని సూచిస్తుందని రాష్ట్రపతి ఒక సందేశంలో తెలిపారు. దుర్గాదేవిని తొమ్మిది రూపాల్లో పూజించడం ఆధ్యాత్మిక శుద్ధికి మార్గం లభించడమే కాకుండా సత్యం , న్యాయం, కరుణతో ముందుకు సాగడానికి కూడా మనల్ని ప్రేరేపిస్తుందని అన్నారు. ఈ పండుగ సమానత్వం, సహనం, ప్రేమ స్ఫూర్తిని ప్రోత్సహిస్తుందని రాష్ట్రపతి తెలిపారు.

NSD

**RAJNATH- EX SERVICEMEN**

పదవీ విరమణ తర్వాత కూడా దేశ నిర్మాణంలో మాజీ సైనికులు చేసిన కృషికి గుర్తింపుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వారిని సత్కరించారు. న్యూఢిల్లీలో 'విక్షిత్ భారత్, మాజీ సైనికుల

సంక్షేమం' అనే అంశంపై నిన్న జరిగిన మొదటి జాతీయ సమావేశంలో రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ, మాజీ సైనికులు దేశానికి అందిస్తున్న సేవల స్ఫూర్తి తో భావితరాలు కూడా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

రక్షణ సిబ్బంది ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ , ఆర్మీ ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సును రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మాజీ సైనికుల సంక్షేమ శాఖ ( DESW) నిర్వహిస్తోంది.

NSD

## INDIA-BHUTAN-MEA

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ న్యూఢిల్లీలో భూటాన్ విదేశాంగ కార్యదర్శి ఓమ్ పెమా చోడెన్‌తో సంప్రదింపులు జరిపారు. రెండు పక్షాలు విస్తృత ద్వైపాక్షిక సంబంధాల ను, ఇరు దేశాల మధ్య సహకారం, ఇతర కీలక రంగాలలో సాధించిన పురోగతిని సమీక్షించాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా , భారత్ – భూటాన్ ల మధ్య రైల్వే సంబంధాల ఏర్పాటు కోసం అంతర్-ప్రభుత్వ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి . కోక్రాఝర్ , గెలెఫు , బనార్హత్, సంత్సేలను కలుపుతూ మొదటి సెట్ క్రాస్-బోర్డర్ రైలు లింక్‌లను ఏర్పాటు చేయాలని ఈ అవగాహన ఒప్పందం భావిస్తోంది.

NSD

## JAL SHAKTI- MEETING

గంగా నది పరిరక్షణ అనేది కేవలం పర్యావరణ కోసం చేస్తున్న కృషి మాత్రమే కాదని, ఇది మన దేశ సాంస్కృతిక వారసత్వం , విశ్వాసం, లక్షలాది మంది ప్రజల జీవనాధారంతో అంతర్గతంగా ముడిపడి ఉందని కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అన్నారు. న్యూఢిల్లీలో గంగా పునరుజ్జీవనంపై సాధికార టాస్క్ ఫోర్స్ 16వ సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా పాటిల్ ఈ విషయం చెప్పా రు. టాస్క్ ఫోర్స్ గత సంవత్సరంలో దాదాపు 80 శాతం

సమస్యలను పరిష్కరించిందని వివరించారు. గంగా, దాని ఉపనదుల కోసం చేస్తున్న పనులు గంగా పునరుజ్జీవనానికి బలమైన పునాది వేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

NSD

## TELANGANA BATHUKAMM- GUINNESS WORLD RECORDS

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న నిర్వహించిన బతుకమ్మ పండుగ వేడుకలు రెండు కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించాయి. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగింది. ఏడు టన్నుల పువ్వులు , 63.11 అడుగుల ఎత్తు , 11 అడుగుల వెడల్పు కలిగి అతిపెద్ద బతుకమ్మ పూల అలంకరణకు రెండు ప్రపంచ రికార్డులు లభించాయి. 13 వందల 54 మంది మహిళలు ఈ ప్రదర్శనలో పాల్గొనగా, ఇది రెండవ రికార్డు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ ప్రదర్శనను ప్రపంచ రికార్డుగా ప్రకటించి , రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహిళా అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్కకు సర్టిఫికెట్లను అందజేశారు.

NSD

## ICC WOMEN'S WORLD CUP 2025

ICC మహిళల ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచకప్ 2025 పోటీలు ఈరోజు గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో ఆతిథ్య భారత్ , శ్రీలంక మధ్య ప్రారంభ మ్యాచ్‌తో ప్రారంభమవుతాయి. ఈ మ్యాచ్ ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. భారత మహిళా క్రికెట్ జట్టు తమ తొలి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టైటిల్ సాధించాలని గట్టి పట్టుదలతో ఉంది. 2025 ఉమెన్స్ వరల్డ్ కప్ పోటీల్లో ఆస్ట్రేలియా , ఇంగ్లాండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ లు పాల్గొంటున్నాయి. భారత్ లో నాలుగు వేదికలు , కొలంబోలో ఒక వేదికపై రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో 28 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. భారత్, పాకిస్తాన్ ల మధ్య అక్టోబర్ 5న కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది.

NSD

## IMD-WEATHER

అండమాన్, నికోబార్ దీవులు , ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్ , మణిపూర్, మిజోరాం, త్రిపురలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు, రేపు తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాబోయే 3, 4 రోజుల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**SEC:**

తెలంగాణలో 565 స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ నిన్న విడుదలయింది. ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు , తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించా లని ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొత్తం 5 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. 565 మండలాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు వచ్చేనెల 23, 27 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. వార్డు మెంబర్లు, సర్పంచ్ ఎన్నికలు వచ్చేనెల 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు దశల్లో జరుగుతాయి.

**MIDDAY**

**SANJIO EP-I 29.09.2025**

**REV PM-DELHI BJP OFFICE**

Prime Minister Narendra Modi today inaugurated the newly built Delhi BJP office at Deen Dayal Upadhyay Marg in the national capital. The inauguration coincides with the Navratri Celebrations. Addressing the gathering on occasion, the Prime Minister said that NDA governments have provided a new model of good governance in the country and it is moving forward with the mantra of development and heritage. He mentioned that NDA government has given the highest priority to the security of the country and its citizens and instilled a sense of confidence in a decisive battle against corruption by freeing the country from major scams. He said, another strong aspect of good governance is that the focus of the government is on delivery and on increasing the savings of the common people. He said, the government is prioritizing both efficient service delivery and boosting the

savings of ordinary citizens. He mentioned that prior to 2014, any income exceeding two lakh rupees was taxable and today, individuals can earn up to 12 lakh rupees without paying any income tax.

**( Byte- Narendra Modi)**

Speaking about the next generation of GST reforms, Mr Modi emphasised to ensure that the reforms directly benefits ordinary citizens for which raising awareness among consumers and shopkeepers is essential. The Prime Minister also said that in those states where BJP is in Opposition, it must hold the government accountable to ensure that GST reductions are passed on to the public.

**( Byte- Narendra Modi)**

Speaking about the ongoing 'Swasth Nari, Sashakt Parivar' Abhiyaan , the Prime Minister termed it as a major initiative for the health check-up of women. He said, so far, free health check-ups have been provided to over to three crore women in health camps. He emphasised that early detection of diseases like TB, breast cancer, and cervical cancer is extremely important and this initiative has been very helpful in this regard.

**( Byte- Narendra Modi)**

Congratulating the party workers, Prime Minister Modi said that Delhi BJP has got a new office on the pious occasion of Navratri. He said, the BJP has completed 45 years since it was founded in 1980. Mr Modi highlighted that the strength of Delhi BJP which it holds is a result of dedication and hardwork of its countless workers over the past decades. Emphasising for working together to build an Aatmanirbhar Bharat and promoting Swadeshi initiatives, Mr Modi said that this is a vital responsibility for party workers. Speaking on the occasion, BJP President Jagat Prakash Nadda said that Prime Minister Modi has dedicated every moment of his life to the Nation and the party. He said, Mr Modi always think about the welfare of the 140 crore people of the country. He said, with the inauguration of this office, the number of BJP offices across the country has gone upto 618.

**( Byte- Narendra Modi)**

The foundation stone for this office was laid by by BJP President Jagat Prakash Nadda on 9th of June, 2023.On the occasion, Delhi Chief Minister Rekha Gupta and Delhi BJP Chief Virendra Sachdeva

**<><> Anand/ Aditya/ Shivang 1943**

**JEETENDRA NP-I**

**29.09.2025**
**PREZ-DURGA PUJA**

President Droupadi Murmu has extended her greetings to citizens living in India and abroad on the eve of Durga Puja. In a message, the President said, the sacred festival of Durga Puja symbolizes culture, faith and spiritual heritage. She said that worshipping Maa Durga in her nine forms is not only a path to spiritual purification but also inspires us to move forward with truth, justice and compassion. She said, this festival promotes the spirit of equality, tolerance and love. The President urged the citizens to take a pledge to make every possible effort to ensure respect for women and to uphold their rightful place in society. She also prayed to Maa Durga to bestow wisdom and courage upon everyone, and to bless all with happiness and prosperity.

**<><>AMAN/2240HRS**
**JEETENDRA:SUSHMA NP-I 29.09.2025**
**RAJNATH- EX SERVICEMEN**

Defence Minister Rajnath Singh today felicitated to Ex- Servicemen for their contribution in nation building even after retirement from the service. Speaking at the first National Conclave on the theme of 'Viksit Bharat and Ex-Servicemen Welfare' in New Delhi, Mr. Singh said that Ex- Servicemen are prosperating not only on the border but also the next generation of the country, through their spirit to serve the nation. Chief of Defence Staff, General Anil Chauhan and Chief of Army Staff, General Upendra Dwivedi also graced the event. The two-days National Conclave is being organised by the Department of Ex-Servicemen Welfare (DESW), under the Ministry of Defence. The conclave aims to galvanize nationwide efforts to enhance the well-being and reintegration of the nation's veterans. Representatives from various Rajya Sainik Boards and Zila Sainik Boards across the country are participating in the event.

**<><>RAHISUDDIEN/2241HRS**
**SJ MP-1**
**30.09.2025**
**INDIA-BHUTAN-MEA**

Foreign Secretary Vikram Misri held consultations with his Bhutanese counterpart Aum Pema Choden in New Delhi. In a statement, Ministry of External Affairs said, Both sides reviewed the full spectrum of bilateral engagements and noted the progress achieved in all key areas of cooperation. During the visit, an Inter-Governmental MoU for the

Establishment of Railway Links between India and Bhutan was signed. The MoU envisages establishment of first set of cross-border rail links, connecting Kokrajhar and Gelephu, and Banarhat and Samtse. These projects are part of broader efforts to enhance connectivity between the two countries and will strengthen economic and people-to-people linkages. Besides, they welcomed the successful commissioning of all six units of 1020 MW Punatsangchhu-II hydropower project which is a major milestone in the realization of India-Bhutan Joint Vision on Energy Partnership.

**<><>AMAN/0433/HRS**

**SJ**

**MP-1 30/09/2025**

**JAL SHAKTI- MEETING**

Union Minister for Jal Shakti C.R. Paatil has emphasized that the conservation of the Ganga is not just an environmental effort, but is intrinsically linked to India's cultural heritage, faith, and the lifeline of millions of people. Mr Paatil stated this While chairing the 16th Meeting of Empowered Task Force on Ganga Rejuvenation in New Delhi. Expressing satisfaction over the achievements, the Union Minister highlighted that nearly 80 percent of the issues taken up during the past year by the Task Force have been successfully resolved. He further stated that these works are laying a strong foundation for Ganga rejuvenation, with efforts across diverse fields creating a holistic framework for the Ganga and its tributaries. He informed that special focus was laid on the status of wetlands in Uttar Pradesh and Bihar, where 282 and 387 wetlands were assessed with 40 in Uttar Pradesh and 19 in Bihar identified as high priority. The Minister urged both states to expedite notifications and provide legal protection to these 59 wetlands. The meeting also focused on strengthening of regulatory framework and discussed floodplain demarcation. Union Minister C R Paatil urged all Ganga basin states to implement the Central Water Commission's technical guidelines, stressing that such regulation is essential to regulate activities in sensitive areas. The meeting brought together key stakeholders from various ministries and state governments along with senior officers of NMCG and participating States.

**<><> CB/Anand 0511/**

**SJ::SWATI MP-I 30.09.2025**

**TELANGANA BATHUKAMM- GUINNESS WORLD RECORDS**

In Telangana, the celebrations of Bathukamma Festival, organised by

the state Government, has set two new Guinness World Records last evening. The event has been held at the Saroornagar Stadium in Hyderabad. The two world records for its largest Bathukamma floral decoration consists of about seven tonnes of flowers and of 63.11 feet high, 11 feet wide. The second record for the highly synchronised performance by a large number of women, of 13 hundred 54 (1354). The representatives of the Guinness World Records declared the performance as a world record and presented certificates to state Tourism Minister Krishna Rao and Women Development Minister Anasuya Sitakka.

Miss World 2025 Opal Suchata Chuangsri and the Miss World team and other finalists of the pageant were also present on the occasion. Speaking on the occasion, the State Tourism Minister congratulated everyone who made the record possible. Telangana Tourism Development Corporation (TGTDC) Managing Director Valluru Kranthi, the final count of women who participated was of 1354 and it was accepted by the Guinness. The Bathukamma was built by around 300 workers with metal, bamboo, and flowers and the structure took 72 hours to complete.

**<><><>M S LAKSHMI/HYDERABAD/MAIL/0515**

**SJ MP-II**

**30.09.2025**

**ICC WOMEN'S WORLD CUP 2025**

In Cricket, the ICC Women's ODI World Cup 2025 will kick-off today with the opening match between hosts India and Sri Lanka at the Barsapara Cricket Stadium in Guwahati. The match will begin this afternoon at 3 PM. The Indian women's cricket team will look to end a 47-year wait for their maiden International Cricket Council (ICC) title. The 2025 Women’s World Cup is the 13th edition of the 50-over cricket tournament featuring 8 teams -- Australia, England, India, New Zealand, South Africa, Sri Lanka, Bangladesh and Pakistan. These teams will compete in 28 league matches in a round-robin format across four venues in India and one in Colombo. The match anticipated match between arch rivals India and Pakistan will take place on 5th of October in Colombo.

**CHIRAG/NET/0456 HRS**

**GAURAV DP-I 29.09.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red color warning for heavy rainfall at isolated places over Saurashtra and Kutch today. The

weather department has also issued an orange color warning for heavy rainfall today over Gujarat, Konkan, Goa and Madhya Maharashtra. Parts of Andaman and Nicobar Islands, Chhattisgarh, Coastal Andhra Pradesh and Nagaland, Manipur, Mizoram and Tripura are also expected to receive light to moderate rainfall in the coming 2 to 3 days. The weather department further predicted thunderstorms and lightning conditions in parts of Andhra Pradesh, Gujarat, Bihar, Jharkhand, Madhya Pradesh, Odisha, Andaman and Nicobar Islands, Telangana, West Bengal and Sikkim during the next 4 to 5 days.

**<><>ISHANI/PRIYA/1313HRS**